W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

21-9-2025



## కీర్తి చక్ర అవార్డు అందుకున్న తులసీదాస్

**హైదరాబాద్ రవీంద్ర భారతిలో అవార్డు ప్రధానం**

ఖమ్మం పట్నానికి చెందిన డాక్టర్ జెట్టి శ్రీకృష్ణ తులసీదాస్ ప్రతిష్టాత్మకమైన కీర్తి చక్ర పురస్కార్ జాతీయస్థాయి అవార్డు శనివారం నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రీ గౌతమేశ్వర శ్రీ ఆర్యాణి సంస్థలు ఆధ్వర్యంలో డా. జి. వెన్నెల గద్దర్ తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ చేతులు మీదగా అందుకు న్నారు.





# నేటి నుండి బతుకమ్మ సంబరాలు

10

ఖమ్మం, మహా



## ఊరూవాడా.. బతుకమ్మ హొరు

- రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో బతుకమ్మ ఏర్పాట్లు
- 25న భద్రాచలంలో పండుగ

బతుకమ్మ సంబురాలు తెలంగాణ వ్యాప్తంగా ధూంధాంగా మొదలుకాను న్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రప్రభుత్వం రోజుకో జిల్లాలో రాష్ట్రస్థాయి వేడుక నిర్వహిస్తుండగా, ఈనెల 25న భద్రాచలంలో పండుగ జరగనుంది. బతుకమ్మ కోసం ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని ప్రధాన ఆలయాలను ముస్తాబుచేస్తున్నారు. రాష్ట్ర షెడ్యూల్ లో భాగంగా ఈ నెల 21న హైదరాబాద్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుంది.



07

## అభివృద్ధి పనులపై పాయం సమీక్ష

**రూ. 203 కోట్లతో 176 పనులు**

పినపాక నియోజకవర్గ స్థాయి ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ అధికారులతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో జరుగుతున్న ఐటీడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ అధికారులతో చర్చించారు.



02

## సింగరేణి స్టేడియం ఇలా ఉంటే ఎలా?

**ఎక్కడ చెత్త అక్కడే.. అంతా అపరిశుభ్రత**

ఎందరో్న క్రీడాకారులను జాతీయ, రాష్ట్ర, జిల్లా మండల, గ్రామీణ స్థాయిలో రాణించేందుకు ఉపయోగపడిన సింగరేణి ప్రధాన ప్రకాశం స్టేడియం నేడు సమస్యలకు నిలయంగా నిలిచిన ట్లుగా పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



08

## నేటి నుంచి బతుకమ్మ సంబరాలు షురూ

**మార్కెట్లోకి వచ్చిన పలు రకాల పువ్వులు**

బతుకమ్మ పండుగ రానే వచ్చేసింది.. బతుకమ్మ సందడితో మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఆదివారం నుంచి బతుకమ్మ సంబరాలు షురూ కావడంతో శనివారం నుండే కొత్తగూడెం మార్కెట్లో పూల అమ్మకాల సందడి మొదలైంది.



06

## సీజ్ చేసిన ఇసుక రాత్రికి రాత్రే మాయం

బూర్గంపాడు మండలంలోని సోంపల్లి గ్రామంలో గత రెండు రోజుల క్రితం అక్రమ ఇసుక డంపులు గుర్తించిన రెవెన్యూ అధికారులు సీజ్ చేసారు.ఆ ఇసుక సుమారు 20 ట్రిప్పుల వరకు ఉంటుందని అంచనా.నామ్స్ ప్రకారం ఈ ఇసుకను బహిరంగంగా వేలం నిర్వహించాలి.ఈ క్రమంలో ఇసుక అక్రమార్కులు మాత్రం ఆ ఇసుకను శుక్రవారం రాత్రి ఎత్తుకుపోయి అధికారులకు ఝులక్ ఇచ్చారు.

FOLLOW: @ANNTELUGU
21-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక

# పినపాకలో ఓటర్ల జాబితా సమీక్ష



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలను 2002, 2025 సంవత్సరాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం తాసిల్దార్ అద్దంకి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ (ఎలక్షన్) రాజేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. 2002లో బూర్గంపాడు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1,93,122 ఉండగా వారిలో పురుషులు 96,630, మహిళలు 96,490, ఇతరులు 2 ఉన్నారు. 2025 నాటికి పినపాక నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,04,978 కు పెరగగా వారిలో పురుషులు 1,00,229, మహిళలు 1,04,694, ఇతరులు 5 కి పెరిగినట్లు సమావేశంలో వెల్లడైంది. సమావేశంలో ఓటర్ల జాబితాలను ఏబిసిడి కేటగిరీలుగా జాబితాలను రూపొందిస్తున్నారు.

# పైడిపల్లి కిషోర్ చొరవతో నిధులు మంజూరు



**బోనకల్ మహా:** ప్రజల సమస్యలు మరియు గ్రామాభివృద్ధి కోసం కావలసిన నిధుల విషయాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి చిన్న బీరువెల్లి గ్రామానికి సీసీ రోడ్ల నిధులను మంజూరు అయ్యేలా చేసినా ఘనత పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ తెలిపారు. చప్పుడు లేని తాటాకుల చిన్న బీరవల్లి గ్రామానికి సొంత డబ్బుతో నేనే సీసీ రోడ్లు వేపించాను. అంటూ సంజీవుడు గ్రామ ప్రజలు మధ్య గొప్పలు వలకపోస్తున్నాడు. సంజీవడు లక్ష్మీ బాంబులా గొప్పలకు పోయి మండల సీనియర్ పార్టీ నాయకుల,గ్రామ ప్రజలు దగ్గర తాటాకు బాంబులా తుస్సుమంటూన్నాడు. చిన్న బిరవల్లి గ్రామాభివృద్ధికి సంజీవని హస్తం నీటిలో బుడగంతా కూడా లేదని గ్రామస్తులు అన్నారు. ఎన్ని కష్టాలు అడ్డంకులు వచ్చినా పార్టీ విడవకుండా, మధిర నియోజకవర్గ మండలాల్లో పార్టీని బలోపేతం చేస్తూ అధికారం ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి ఎంతో కాలంగా ఒంటరిగా పోరాడుతున్న పైడిపల్లి కిషోర్ కుమార్ చిన్నబిరవల్లి గ్రామాభివృద్ధికి సిసి రోడ్లు నిధులు మంజూరు కు మూల కారణం అన్నారు. పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ కి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ



**తిరుమలాయపాలెం, మహా:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్లు సాక్సులు. పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి. తల్లిదండ్రులైన రాఘవరెడ్డి, స్వరాజ్యం, జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చుతో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి కి విద్యార్థులు అంటే మక్కువతో ఉచితంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ పాఠశాలలు. మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సైకల పంపిణీ బూట్లు సాక్సులు పంపిణీలు. జరుగుతున్నాయని ఈ ట్రస్టు ద్వారా ముందు రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు జరగనున్నాయని అన్నారు. అనంతరం వారి చేతుల మీదగా గ్రామ కాంగ్రెస్ నాయకులతో విద్యార్థులకు బూట్లు సాక్సులు. పంపిణీ చేశారు. అక్కడ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్ కోఆప్షన్స్ షేక్ సైఫుద్దీన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య మాజీ కాంగ్రెస్ ఉపసర్పంచ్ రాయిండ్ల వెంకన్న జాల కిరణ్ షేక్ సలీం రావూరి యాకోబ్రావ్ రెడీమెయిన్. షేక్ రషీద్ నజీర్ గోకినపల్లి మహేష్ షేక్ యాకోబ్ పాషా అల్లమల్ల గోపి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# సింగరేణి స్టేడియం ఇలా ఉంటే ఎలా?

## ఎక్కడ చెత్త అక్కడే.. అంతా అపరిశుభ్రత

- ఈగల గోల దోమల పోటు
- విష సర్పాలతో భయం భయం
- మరుగుదొడ్లు కంపు
- ఎక్కడపడితే అక్కడ ఇనుప వస్తువులు
- శిధిలావస్థలో క్రికెట్ స్కోర్ బోర్డు
- ముళ్ళ పొదల్లో డస్ట్ బిన్ డబ్బాలు
- పర్యవేక్షణ శూన్యం ప్రజలకు అసౌకర్యం







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ఎందరో క్రీడాకారులను జాతీయ, రాష్ట్ర, జిల్లా మండల, గ్రామీణ స్థాయిలో రాణించేందుకు ఉపయోగపడిన సింగరేణి ప్రధాన ప్రకాశం స్టేడియం నేడు సమస్యలకు నిలయంగా నిలిచినట్లుగా పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి నడిబొడ్డులో ఉన్న ఒకే ఒక ప్రధాన సింగరేణి స్టేడియం కావడంతో జిల్లాలోని అనేకమంది ఇక్కడకు క్రీడాకారులు ప్రజలు వచ్చి కొందరు క్రీడా పోట్లాడుతూ మరికొందరు వ్యాయామం వాకింగ్ వంటి కార్యక్రమాలు చేసుకుంటుంటారు. అంతేకాకుండా ఇదే స్టేడియంలో కోల్ ఇండియా స్థాయి పోటీలు కూడా జరుగుతుంటాయి అలాంటి వేదికగా ఉన్న సింగరేణి స్టేడియం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. స్టేడియంకు ప్రతిరోజు తెల్లవారుజామున 4 గంటల నుండి మహిళలు పురుషులు వచ్చి వాకింగ్ చేస్తూ సేద తీరుతుంటారు. వేసవి సెలవుల్లో సైతం విద్యార్థిని విద్యార్థులకు ఈ స్టేడియం ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యార్థులకు కోకో వాలీబాల్ బాస్కెట్బాల్ ఇతర ఆటల పోటీల్లో శిక్షణకు వేదికగా నిలుస్తోంది. అంతేకాకుండా పలు సందర్భాలలో క్రికెట్ పోటీలు కూడా జరుగుతుంటాయి. ఈ పోటీలకు సంబంధించిన సరైన వసతులు లేక క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. క్రికెట్ స్కోర్ బోర్డు శిథిలావస్థలో కనిపిస్తోంది. అనేక సమస్యలతో సింగరేణి ప్రధాన స్టేడియం నెలకొని ఉండడం వల్ల పలువురు ఆవేదన చెందుతున్నారు. సింగరేణి ప్రధాన స్టేడియంలో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది. ఈ చెత్త నుండి వెలువడుతున్న దుర్వాసన వల్ల స్టేడియం కొచ్చే ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. చెత్త వేసుకునేందుకు ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ డబ్బాలు ముళ్లపదల్లో దర్శనమిస్తున్నాయి. ప్రతిరోజు పేరుకుపోయిన చెత్తను తీసి వేయించి శుభ్రంగా ఉంచాల్సిన నిబంధన ఉన్న ఈ పద్ధతి సక్రమంగా అమలు కావడం లేదని క్రీడాకారుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**వాకింగ్ ట్రాక్ చుట్టూ పిచ్చి చెట్లు...**

శుభ్రతతో ఉండాల్సిన వాకింగ్ ట్రాక్ అపరిశుభ్రంగా తలపిస్తుంది. ట్రాక్ చుట్టూ పిచ్చి చెట్లు గుబురుగా పేర్కొని పోవడం వల్ల వాకింగ్ చేసే వారికి అసౌకర్యం కలుగుతుంది. అంతేకాకుండా విష సర్పాలు కూడా సంచరిస్తుండడం వల్ల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గుబురుగా వెలసి ఉన్న చెట్లను తక్షణమే వాటిని తొలగించాలని క్రీడాకారులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెట్లు పెరిగి దుర్వాసన వస్తుంది. ఈ సమస్యను గమనించి స్టేడియంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడంతోపాటు శుభ్రత పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. సమస్యలకు అసౌకర్యాలకు నిలయంగా నిలిచిన సింగరేణి ప్రకాశం స్టేడియంపై సింగరేణి సివిల్ అధికారులు దృష్టి సారించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని క్రీడా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు స్టేడియం మొత్తం అధ్వానంగా మారిందని తెలిపారు. స్టేడియంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని దీనిని మెరుగుపరచాలని కోరుతున్నారు. పరిసర ప్రాంతాల్లో ఇనుప వస్తువుల పరికారాలు ఎక్కడ పడితే అక్కడ పడి ఉన్నాయని వాటిని కూడా తొలగిస్తే స్టేడియం శుభ్రంగా కనిపిస్తుందని క్రీడాకారులు సూచిస్తున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సందడి

- స్కూళ్లకు దసరా సెలవులు
- ఇంటికి బయలుదేరిన హాస్టల్ విద్యార్థులు
- సమయానికి బస్సులు లేక ప్రయాణికుల ఇబ్బందులు
- ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం ప్రయాణికుల సందడి కనిపించింది. దసరా పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం సర్కార్, ప్రైవేట్ బడులకు సెలవులు ప్రకటించింది. ఈ నెల 22 నుంచి దసరా హాలీడేస్ ప్రారంభం కానున్నాయి. దీంతో అక్టోబర్ 3 వరకూ సెలవులు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో హాస్టల్ ఉండే విద్యార్థులంతా ఇంటి బాట పట్టారు. విద్యార్థులకు సంబంధించిన సామాగ్రిని తమ తల్లిదండ్రులు పట్టుకొని ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు బస్టాండ్కు చేరుకోవడంతో ప్రాంగణమంతా సందడి వాతావరణం ఏర్పడింది. అయితే సమయానికి బస్సులు దొరకక గంటల తరబడి తమ పిల్లలతో తల్లిదండ్రులు పడిగాపులు కావలసిన పరిస్థితి నెలకొంది. దసరా సెలవులను దృష్టిలో పెట్టుకొని దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఆర్టీసీ యాజమాన్యం



ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జీళ్ళచెరువు చిన్న స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కూసుమంచి, సెప్టెంబర్ 20, మహా:** కూసుమంచి మండలం లోని జీళ్ళచెరువు ప్రాథమిక పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనం గా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు, సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుక జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ హరిలాల్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించిన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల ఉమా, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగశిరోమణి, విజయలక్ష్మి, అంగన్ వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, సరిత పాల్గొన్నారు.

# స్పెషలిస్ట్ హెల్త్ క్యాంపు విజయవంతం



**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 20 మహా:** శనివారంనాడు పీహెచ్సి మొరంపల్లి బంజారా బూర్గం పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలకు అత్యధికముగా డాక్టర్ లక్ష్మి సాహితి గారి ఆధ్వర్యంలో స్వస్థనారి శ్వాసక్తి పరివార్ అభియాన్ మహిళ శక్తివాంతమైన కుటుంబం అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు అన్ని మండలాల పీహెచ్సి నందు ఈ స్పెకలిస్ట్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మొరంపాల్బిటంజర్ పీహెచ్ సి నందు విక్టర్ వందనం స్పెషలిస్ట్ గారితో 68 మందిని పరీక్షించడం జరిగింది. తదుపరి పరీక్షలు మరియు చిన్న చిన్న శాస్త్రచికిత్సలు కొరకు నిర్ధారణకు జిల్లా ఆసుపత్రికి రిఫర్రల్ చేయడం జరిగింది మిగతా వారికీ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లోక్టర్ తో పాటు ఆయుష్ డాక్టర్స్ జయ, విజయా, హెయో బంగారం రవి హ్ప్ రమణ, దీపిక, సిజన్య, ఆశలు పాల్గొన్నారు.

# ప్రగతి విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు





**కూసుమంచి, సెప్టెంబర్ 20, మహా:** మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో శనివారం నాడు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు దసరా సెలవుల నేపథ్యంలో ఒకరోజు ముందుగానే మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అందరూ బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించారు. అశ్వయుజ మాసంలో వచ్చే బతుకమ్మ దసరా పండుగకు తొమ్మిది రోజుల ముందుగా నిర్వహించే పూల బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ బొడ్డెమ్మఆమె గౌరీ దేవి, బతుకమ్మను, (ఏడు రోజులు జరుపుకునే ఈ బతుకమ్మ పండుగ) శనివారం ఘనంగా ప్రగతి విద్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాలయము కరస్పాండెంట్ కొక్కిరేణి సీతారాములు విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సంతోషంగా బతుకమ్మను వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు

# పాపకొల్లు హై స్కూల్‌లో స్వచ్ఛ భారత్ - స్వచ్ఛహి సేవా



**జూలూరుపాడు, సెప్టెంబర్ 20, (మహా):** మండల పరిధి పాపకొల్లు గ్రామపంచాయతీలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ – స్వచ్ఛహీ సేవా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, కార్యక్రమం విజయవంతంగా కొనసాగి స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పించే వేదికగా నిలిచింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి జుంకీలాల్, పాఠశాల హెచ్ఎం మేరా సాహెబ్, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజుకు చేరిన హాస్టల్ కార్మికుల నిరవధిక సమ్మె

**జూలూరుపాడు, సెప్టెంబర్ 20, (మహా):** మండల పరిధి పడమట నర్సాపురం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికులు ఈనెల 12న చేపట్టిన నిరవధిక సమ్మె నేటితో 8వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా వారు మండల కేంద్రంలో వ్యాపార సముదాయాల వద్ద బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ అందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా అప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని, మరణించిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన పాఠశాలల వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.



FOLLOW: @ANNTELUGU
21-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




# గుండెపుడిలో తీవ్ర నీటి ఎద్దడి

### 15 రోజులుగా అవస్థలు పడుతున్న ప్రజలు.. పట్టించుకోని గ్రామ పాలన అధికారి

**జూలూరుపాడు, సెప్టెంబర్ 20, (మహా):** మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో గత 15 రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోవడం వలన తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని అన్నారు. చేతిపంపులను ఆశ్రయిస్తే, మురుకు నీరు వస్తుందని వాపోయారు. ఈ విషయంపై గ్రామ కార్యదర్శికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు శుక్రవారం నుండి పంచాయితీ ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్నారని, కానీ అవి అందరికీ సరిపోవటం లేదని వాపోయారు. వెంటనే పైపులైన్ మరమ్మత్తులు చేపట్టి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. లేని యెడల బిందెలతో మహిళలమంతా రోడ్డు ఎక్కుతామని అధికారులను హెచ్చరించారు.

## బొమ్మనపల్లి స్కూల్లో బతుకమ్మ సంబురాలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు పిటిఎం సమావేశం నిర్వహణతో పాటు ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జి ఎఫ్) సారథ్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు బతుకమ్మలను తయారు చేసుకొని వచ్చి పాఠశాల ప్రాంగణంలో అందరూ కలిసి బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాలలో చదువులతో పాటు వివిధ అంశాలలో ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఇటీవల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం అందుకున్న వారిని ఈ సందర్భంగా బొకేలు శాలువాలతో సత్కరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొగాకు లక్ష్మి, బొమ్మనపల్లి జిల్లా పరిషత్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మంగీలాల్, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా కోఆర్డినేటర్, రిటైర్డ్ హెచ్ఎం మేకల జ్యోతి రాణి, జాయింట్ సెక్రటరీ కళ్యాణి, స్కూల్ హెచ్ ఎం ఉమా, అసిస్టెంట్ టీచర్ జరపల పద్మ, ఐఆర్పి టీచర్ నీరజా షారోన్, సిఆర్పి అబ్బయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎస్ జి ఎఫ్ అడ్వైజర్స్, రిటైర్డ్ తహసిల్దార్ నాగరాజు ప్రమీల దంపతులు బహుమతులను స్పాన్సర్ చేశారు.



## పోషణ మాస ఉత్సవాలలో సామూహిక శ్రీమంతాలు

**సత్తుపల్లి,సెప్టెంబర్ 20: మహా:** పట్టణ పరిధిలోని కొత్తూరు గ్రామ రైతు వేదికలో సత్తుపల్లి నిర్ణీత పరిధిలోని ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. పోషణ మాసం కార్యక్రమానికి హాజరైన 9 మంది గర్భవతులకు తల్లి,బిడ్డ క్షేమంగా ఉండాలని ఎమ్మెల్యే రాగమయి చేతుల మీదుగా సామూహిక శ్రీమంతం,ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నపిల్లల పోషణలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు మరో కన్న తల్లి పాత్ర పోషిస్తున్నారని వారి గొప్పతనం వెలకట్టనేలేదని ప్రశంసించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అధిక మోతాదు పోషకాలను ఐ.సి.డి.ఎస్ వేదికగా చిన్నపిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి సి.డి.పి.ఓ మెహర్ఉనీస,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, అంగన్వాడి సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్లు,ఆయాలు,పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆశ్రమ పాఠశాలల డైలీ వేజెస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**టేకులపల్లి - మహా:** ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలోని సమ్మె శిబిరాన్ని ఉపాధ్యాయులు సందర్శించి సంఘీభావాన్ని, మద్దతును తెలిపారు. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ.... రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలలో గత 30 సంవత్సరాలుగా అరకొర జీతాలతో పని చేస్తూ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో అన్ని సేవలు అందిస్తూ, పాఠశాలలు సజావుగా నడవడానికి నిరంతరం సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ వారి వేతనాన్ని తగ్గించడం సరైనది కాదని,వెంటనే ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ జారీ చేసిన జీ.ఓ.64ను వెనక్కి తీసుకొని గతంలో మాదిరిగా వారికి ఇస్తున్న వేతనాలను చెల్లించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని,మరణించిన వర్కర్ల యొక్క కుటుంబంలో ఒకరికి డైలీ వేజెస్ వర్కర్గా ఉద్యోగం ఇవ్వాలని,25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని,10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలు కేవలం డైలీ వేజెస్ వర్కర్లతో మాత్రమే నడుస్తున్నాయని,అనేక పాఠశాలల్లో ఒకరు లేదా ఇద్దరూ రెగ్యులర్ వర్కర్లు మాత్రమే పనిచేస్తున్నారని,వారితో పాఠశాలల నిర్వహణ అసాధ్యమని అన్నారు.ప్రభుత్వానికి అందిస్తున్న సేవలకు గాను జీతాలను పెంచడం చూశాము,కానీ ఉన్న జీతాలను తగ్గించడం అనేది ఇప్పుడే చూస్తున్నామని,ఇది వారిని నిరుత్సాహపరచడమేనని,గతంలో ఎన్నడూ ఈ విధంగా చూడలేదని,రెగ్యులరైజ్ చేయమని డిమాండ్ చేస్తే ఈ విధంగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా మారుస్తూ జీతాలను తగ్గించడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.కిషన్,కె.ఎర్రయ్య, డి.వీరన్న,ఎం.శ్రీనివాసరావు, బి.వీరన్న, బి.కస్నా నాయక్ టి.రామారావు, ఎం.రాంబాబు, కె.బిక్షమయ్య, బి.శ్రీవాణి, జి.బిచ్చ,డి.స్వామి, జానయ్య పాల్గొన్నారు

## సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సింగరేణి కాలర్స్ కంపెనీకి ప్రతి ఉద్యోగి కార్మికుడు కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం తిరుమల రావు అన్నారు. సింగరేణి డైరెక్టర్(ఈ అండ్ ఎం)బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాను శనివారం ఆయన సందర్శించారు. ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు కొత్తగూడెం ఏరియా తరపున పూల మొక్క శాలువాతో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల శాఖాధిపతులు అధికారులు పరిచయం చేసుకున్నారు.అనంతరం డైరెక్టర్ కొత్తగూడెం ఏరియాలోని అధికారులు సూపర్వైజర్లు ఎంతమంది పనిచేస్తున్నారు ఇంకా ఎంతమంది వేకెన్సీ ఉందని సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో ప్రతి ఒక్కరూ అంకితభావం పనిచేసి సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులు అవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డీజీఎం(పర్సనల్) జివి.మోహన్ రావు, డీజీఎం(ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం(ఈ అండ్ఎం) ఏరియా వర్క్ షాప్ జె.క్రిస్టోఫర్, కొత్తగూడెం ఏరియా ఇతర విభాగాల అధిపతులు, ఈ అండ్ఎం అధికారులు పాల్గొన్నారు.



# వాగోడ్డుతండా స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం గోలియా తండా పంచాయితీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వాగోడ్డు తండ లో ఉపాధ్యాయులు బానోతు లక్ష్మనాయక్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్కూల్ ఆవరణలో ముందస్తు బతుకమ్మ సంబరాలలో పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు కు అర్థం పట్టే పండుగ అని విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను ఒకచోట పేర్చి పాఠశాలలలో విద్యార్థులు ఈ ఉపాధ్యాయులు ఆడారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరన్న అంగన్వాడి పద్మ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు





**జూలూరుపాడు సెప్టెంబర్ 20, (మహా):** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 21 నుండి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. మండల పరిధి నర్సాపురం లోని వశిష్ట విద్యా మందిర్ లో శనివారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తీరొక్క పూలతోటి బతుకమ్మలు పేర్చి గౌరమ్మ ఆట పాటలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం, వశిష్ట విద్యా మందిర్ ఉపాధ్యాయుల బృందం తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమంపై ఫోకస్ పెట్టండి

- సింగరేణి కార్మికుల సంక్షేమంపై ఫోకస్ పెట్టండి
- లాభాల వాటాపై ప్రకటన చేయండి
- స్వంత ఇంటి పథకం అమలు చేయాలి
- మెడికల్ బోర్డు ఏర్పాటు చేయండి
- సీఎం రేవంత్ రెడ్డికి గుర్తింపు యూనియన్ వినతిపత్రం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సింగరేణిలో పనిచేస్తున్న పర్మినెంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు సంక్షేమానికి పాటుపడాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర నాయకులు, యూనియన్ గౌరవాధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ శివరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ శనివారం వినతి పత్రం అందజేశారు. వాస్తవ లాభల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, స్వంత ఇంటి పథకం అమలు, మెడికల్ బోర్డు ఏర్పాటు అందరిని అన్ ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా త్వరగా ఇచ్చేట్లు ఆదేశాలి వ్వాలని, ఇన్కమ్ టాక్స్ విషయంలో పర్క్యూస్ పై రికవరీ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. నూతన బొగ్గగనులు వచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి, కోయగూడెం -3, సత్తుపల్లి -3, తాడిచర్ల -2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. సమస్యలపై యాజమాన్యానికి వినతులను పంపించి దసరా తరువాత సంబంధిత మంత్రులు యాజమాన్యం యూనియన్ ను కూర్చుండబెట్టి తగు నిర్ణయం తీసుకుంటాను అని సీఎం చెప్పినట్లుగా యూనియన్ నాయకులు తెలిపారు. లాభాల వాటా విషయంలో యాజమాన్యం యూనియన్ నాయకులు చర్చించుకొని సంబంధిత మంత్రిని కలిసి తగు నిర్ణయం తీసుకోమని ఆదేశాలు ఇస్తానని సీఎం పేర్కొనడంతో ఆయనకు యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు.

# కమలాపురం సాయిమెరిట్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలు





**ముదిగొండ సెప్టెంబర్ 20 మహా:** ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హై స్కూల్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టత, దాని చరిత్ర గురించి వివరించారు. బతుకమ్మ పండుగ సాంప్రదాయకంగా స్త్రీ సృష్టికి, భూమి ఫలవంతమైన శక్తికి ప్రతీక. ఈ పండుగ ద్వారా యువతరం తమ సంస్కృతి మరియు సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాయి మెరిట్ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలలోనూ చురుగ్గా పాల్గొంటారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఇవి విద్యార్థులలో సామూహిక ఐక్యత, సహకార భావాన్ని పెంపొందిస్తాయని వారు వివరించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో అద్భుతంగా తయారు చేసిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ రకాల పూలు, విత్తనాలు, గింజలు ఉపయోగించి తయారు చేసిన ఈ బతుకమ్మలు, విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయి. అలాగే, విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

# పెన్షన్స్ పెంచాలని వికలాంగులు ధర్నా



**ముదిగొండ సెప్టెంబర్ 20 మహా:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి, (విహెచ్పిఎస్) ఆధ్వర్యంలో మండలపరిధిలో వల్లాపురం, మాదాపురం గోకినేపల్లి తదితర గ్రామాలలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భం గా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పెన్షన్స్ పెంచుతామని ఇచ్చిన హామీను సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేసారన్నారు. పెన్షన్స్ పెంచకుంటే సీఎం పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పంచా యతీ సెక్రెటరీలకు అందజేశారు. విహెచ్పి ఎస్ జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం, మండల అధ్యక్షులు గుంజులూరి రాంబాబు, ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు, ఎల్ బద్రం, విహెచ్పిఎస్ సభ్యులు పాశం బాలు, జొన్నలగడ్డ సుధారాణి,త్రివేణి, బ్రహ్మాచారి,ధనియాకుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు నోటుబుక్స్ పంపిణీ



**అశ్వాపురం.మహా:** అశ్వాపురం మండలం లోని వెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ సుబ్రహ్మణ్య ఆగ్రో ఏజెన్సీస్ ఆధ్వర్యంలో స్పిక్ కంపెనీ సౌజన్యంతో....%ణతీ% సోమా నితీష్ రెడ్డి పుట్టినరోజు నేపద్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులను 80 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య ఏజెన్సీస్ యజమాని సోమ వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులుకష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని చదువుతూనే పేదరిక నిర్మూలన సాధించవచ్చుని అక్కడి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు,

# సీజ్ చేసిన ఇసుక రాత్రికి రాత్రే మాయం

**బూర్గంపహాడ్ మహా సెప్టెంబర్ 20:** బూర్గంపాడు మండలంలోని సోంపల్లి గ్రామంలో గత రెండు రోజుల క్రితం అక్రమ ఇసుక డంపులు గుర్తించిన రెవెన్యూ అధికారులు సీజ్ చేసారు.ఆ ఇసుక సుమారు 20 ట్రిప్పుల వరకు ఉంటుందని అంచనా.నామ్స్ ప్రకారం ఈ ఇసుకను బహిరంగంగా వేలం నిర్వహించాలి.ఈ క్రమంలో ఇసుక అక్రమార్కులు మాత్రం ఆ ఇసుకను శుక్రవారం రాత్రి ఎత్తకుపోయి అధికారులకు ఝలక్ ఇచ్చారు.సీజ్ చేసిన ఇసుకను రాత్రికిరాత్రే మాయం చేసి, అక్రమార్కులు మాత్రం అధికారులకు పెను సవాళ్లు విసిరారు.రాత్రికి రాత్రే లారీలతో మండల కేంద్రం మీదుగా,తరలించడం గమనార్హం.ఇసుకను అక్రమంగా తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారు.అక్రమార్కుల తీరుపై అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచిచూడాలి.



# విద్యుత్ శాఖ లైన్స్‌ను పరిశీలించిన ఎస్ఈ

**ముదిగొండ సెప్టెంబర్ 20 మహా:** మండల కేంద్రమైన ముదిగొండతోపాటు, వెంకటాపురం గ్రామంలో ఇండ్ల మీద నుంచి వెళుతున్న 11 కెవి విద్యుత్ తీగలను తొలగించి నూతనంగా ఏర్పాటు చేయటాన్ని ఆశాఖ జిల్లా అధికారి ఇనుగుర్తి శ్రీనివాసచారి శనివారం ముదిగొండ,వెంకటాపురం గ్రామాలను సందర్శించి విద్యుత్ తీగలను పరిశీలించారు. ఈసందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనగుర్తి శ్రీనివాసచారి మాట్లాడుతూ ప్రమాదంగా ఉన్న విద్యుత్తు లైన్స్ ను మార్చాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, నిధులు మంజూరు చేయటంతో గ్రామ జనవాసాల ఇండ్లపై నుండి గోకినేపల్లి వరకు వెళుతున్న విద్యుత్ లైన్స్ ను మార్చామన్నారు.విద్యుత్ ప్రమాదాల నుండి ప్రజలను కాపాడేందుకు విద్యుత్ తీగలు మార్చే చర్యలు చేపట్టేమన్నారు. అనంతరం ముదిగొండ,వెంకటాపురం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ఈ ఇనగుర్తి శ్రీనివాసచారిని శాలువాతో ఘనంగా సన్మానించి, వారితోపాటు,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ ఖమ్మం రూరల్ డివిజన్ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు, ముదిగొండ ఏడిఈ బి రామకృష్ణారావు,ఏఈ మేకపోతుల శ్రీనివాసరావు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ విజ్ఞాన్ స్కూల్‌లో బతుకమ్మ సందడి

**మణుగూరు, మహా :** మణుగూరు మండల పరిధిలోని గుట్ట మల్లారం శ్రీ విజ్ఞాన్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ముందస్తుగా తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి తెలంగాణ సాంప్రదాయాల ప్రాముఖ్యతను వివరించారు. ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొనడంతో వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, నవదుర్గ, రావణ వధ, నవరాత్రి ఉత్సవాలపై సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి నృత్యాలు చేయడం, మహిళలు సంప్రదాయ బతుకమ్మలను అలంకరించి ప్రదర్శించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సప్పిడి సాంబశివరెడ్డి విద్యార్థులకు తెలంగాణ చరిత్ర, బతుకమ్మ పండుగ ఆవిర్భావం, ఆచారాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ విధమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే పాయంను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులలో దేశభక్తి, సాంప్రదాయాల పట్ల గౌరవభావం పెంచడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తెలియజేసింది. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రజిత, ప్రిన్సిపాల్ రత్నకుమార్, ఇన్‌చార్జీలు దుర్గాదేవి, ధనలక్ష్మి, డాన్స్ మాస్టర్ సోమేశ్, సాజిదా, రోహిత తదితరులు పాల్గొన్నారు. మణుగూరు పట్టణంలోని పాఠశాలలో దసరా పండుగను పురస్కరించుకొని పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శనివారం ఉత్సాహభరిత వాతావరణం లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బతుకమ్మ ఆటపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రావిటీ ప్రీమియర్ స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ

**టేకులపల్లి - మహా :** మండలంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు పాఠశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోడ పుణ్యా నాయక్ మాట్లాడుతూ... మన యొక్క సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందాన్నిచ్చిందని, బతుకమ్మ యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేస్తూ మీరు కూడా ముందు ముందు మన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలి, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడా పుణ్య నాయక్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి పాఠశాల డైరెక్టర్ గంగ ఉపాధ్యాయులు సుధాకర్, భవాని, సునీత, లలిత, సరస్వతి, రజిత, రేణుక, కావ్య సుశీల, మంగ, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పింఛన్లు పెంచాలంటూ ధర్నా

**అశ్వాపురం.మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకా రం వికలాంగులకు రూ 6 వేలు, చేయూత పెన్షన్ దారులకు రూ 4 వేలు వెంటనే పెన్షన్ పెంచాలని విహెచ్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాల యల ఎదుట నిరసన చేపట్టి గ్రామపంచాయతీ కార్యద ర్శులకు వినతి పత్రాలను అందజేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జరిగిన ఈ నిరసనలో వికలాంగులకు రూ 4 వేల నుండి రూ 6 వేలు మరియు చేయూత పెన్షన్ దారులకు రూ 2 వేల నుండి రూ 4 వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికీ పెన్షన్ పెంచలేదని వారు విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇసంపల్లి కృష్ణ మాదిగ, చెట్టిపల్లి భాస్కర్ మాదిగ, వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు రసాల లింగస్వామి యాదవ్, జక్కుల సాంబశివరావు, కంచుగంట్ల వెంకన్న, గజ్జి శ్రీనివాసు, చిరునాగుల లింగయ్య, బాలిన మిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యశాలలు ఆకస్మిక తనిఖీ

**జూలూరుపాడు, సెప్టెంబర్ 20, (మహా):** మండల కేంద్రంలోనీ గ్రామీణ వైద్యశాలలను వైద్య ఆరోగ్య శాఖ భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సైదులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలో కొంతమంది ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లు, రోగులకు అధిక మోతాదులో యాంటీబయోటిక్స్ వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అందువల్లనే తనిఖీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆర్ఎంపీలు తమ స్థాయికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహిస్తున్నారని విషయం తెలుసుకున్న కొందరు ఆర్ఎంపీలు వైద్యశాలలను వదిలి పారిపోయినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, సిహెచ్ఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మెగా బ్లాక్ ప్లాంటేషన్ ఏర్పాటు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 మహా:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న మెగా బ్లాక్ ప్లాంటేషన్ ను శనివారం ఎంపీడీఓ యం.యర్రయ్య ప్రారంభించారు. మండలం లోని అప్పలనరసింహాపురం లో ప్రభుత్వం కు చెందిన 4 ఎకరాలను ప్లాంటేషన్ కు కేటాయించారు. ఈ మేరకు ఆ స్థలంలో 6 వేల మొక్కలను నాటే కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వనాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.16 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి శివ, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెనికె జానకిరామయ్య. ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రిహం పాల్గొన్నారు.

# మునగ తోటను సందర్శించిన కలెక్టర్ జితేష్

**అశ్వాపురం, మహా:** మండలం లోని నెల్లిపాక పంచాయితీ నెల్లిపాక గ్రామం లో రైతు ముంద్రు నాగసుధీర్‌కు ద్వారా ఇచ్చిన మునగ తోటను సందర్శించిన ఎల్ వి సుబ్బారావు రిటైర్డ్ ఐఏఎస్, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిఆర్ డి వో విద్యాచందన, ట్రైనీ కలెక్టర్ తృనాల్ శ్రేష్ఠ, అశ్వాపురం ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్, ఎంపీవో ముత్యాలరావు, ఏపివో సీతారామయ్య, నెల్లిపాక సెక్రటరీ వెంకటేశ్వర్లు, రైతులు విరమచినేని పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై పాయం సమీక్ష

## రూ. 203 కోట్లతో 176 పనులు

**మణుగూరు, మహా :** పినపాక నియోజకవర్గ స్థాయి ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ అధికారులతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో జరుగుతున్న ఐటీడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ అధికారులతో చర్చించారు. నియోజకవర్గంలో ఎస్ టిఎస్.డిఎఫ్ ఆర్టికల్ 275(ఐ), ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఈఐ), సిఎస్ఆర్. నిధుల కింద మొత్తం 176 పనులకు 203 కోట్లు 85 లక్షల 15 వేల రూపాయల వ్యయంతో చేపట్టిన పనులను సమీక్షించారు. వీటిలో 45 పనులు పూర్తవగా, 58 పనులు కొనసాగుతున్నాయి. అలాగే 57 పనులు ప్రారంభించాల్సి ఉండగా, 16 పనులు టెండర్ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తయ్యేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పాయం సూచించారు. ఇంకా ప్రారంభించాల్సిన 57 పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. అదేవిధంగా కొత్త ప్రతిపాదనలు అందజేయాలని, వాటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడం తన బాధ్యతని తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిఏ డిఇ లు మధుకర్, రాజు, ఏఇ లు ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## చిన్నమండవ గ్రామపంచాయితీ కార్యాలయం ముట్టడి మహాదర్నా

**చింతకాని, మహా:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చింతకాని మండల చిన్నమండవ పంచాయతీ కార్యాలయం ముందు వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు చేయూత పెన్షన్ దారులతో మహాధర్నా నిర్వహించారు.ఈ మహా ధర్నా కార్యక్రమానికి చిన్నమండవ గ్రామ అధ్యక్షులు గుండ్ల ప్రవీణ్ మాదిగ మాట్లాడుతు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టారని, వీరి మాటలన్నీ ఓట్లు వేసి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారు కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వారు చేసిన వాగ్దానాలను మరిచిపోయారు 20నెలలు గడుస్తున్న పెన్షన్లను పెంచకుండా కాలయాపన చేస్తున్నా ప్రభుత్వం తక్షణమే వికలాంగులకు 6000 రూపాయలు పెంచాలని వృద్ధులకు వితంతు,ఒంటరి మహిళలకు నేత గీత బీడీ కార్మికులకు 4000 రూపాయలు పెంచాలని అలాగే కండరాల బలహీనత కలిగిన వారికి15000 రూపాయల పెంచాలని అలాగే కొత్తగ పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పద్మశ్రీమందకృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్లు పెంచే వరకు ఉద్యమాన్ని మరింత చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అనంతరం గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి కి (సిబ్బందికి)వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల చంద్రమ్మ, గంగుల మల్లయ్య , గుండ్ల కరణమ్మ, అమర్లపూడి కళ్యాణి, బదరుపల్లి రమణ, అన్నేపోగు రుతుమ్మ,గుండ్ల వెంకటేశ్వర్లు, గుండ్ల వరయ్య, మద్దెల అంజయ్య, అమర్లపూడి రాజశేఖర్ , గంగుల నాగరాజు,బండర్ నవీన్,పాల్గొన్నారు.





## పీయం జూగా పథకంలో నెలాఖారు నాటికి పూర్తి చేస్తాం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 మహా:** జిల్లాలో విద్యుత్ కనెక్షన్ లేని ఇళ్లు లేకుండా చేయటమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసచారీ పేర్కొన్నారు. మండలం లోని తిరుమలాపురం లో అంగన్వాడీ కేంద్రం కు జూగా పథకం కింద విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేశారు. శనివారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..జిల్లాలో ఎస్సీ, ఎస్టీ లు విద్యుత్ కనెక్షన్ లేని వారికి ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. సర్వీస్ లేని వారి ని గుర్తించి అందించే ' విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ లేని ఇళ్లు లేకుండా చేసి జిల్లా ను ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జన జీవనం కు దూరంగా ఉన్న వారిని గుర్తించి వారికి విద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అవసరమైన చోట ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ ను అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 149 కనెక్షన్లు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఖమ్మం డివిజన్లో 16, ఖమ్మం రూరల్ డివిజన్ లో 12, సత్తుపల్లి డివిజన్ లో 7 గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు. సర్వీస్ లేని ప్రతీ ఒక్కరికి సర్వీస్ ను అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ నెలాఖారు నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈఈ లు చింతమళ్ల నాగేశ్వరరావు, బద్రుపవార్, ఏడీ లు చక్రవర్తి, " కోక్యానాయక్, ఏఈ.కె.రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలకు ముప్పు

**మణుగూరు, మహా :** సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని, దుమ్ము, ధూళి కారణంగా ప్రజలు ప్రాణాంతక వ్యాధులతో తల్లడిల్లుతున్నారని మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం రాజుపేట, విఠల్‌రావు నగర్, కోటకట్ట గ్రామాల ప్రజలు మా గ్రామాలను నిర్వాసిత ప్రాంతాలుగా గుర్తించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ, సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జిఎం కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయంల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎస్ఓటు జిఎం శ్రీనివాసచారి, తహసిల్దార్ అద్దంకి నరేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ మిడియం బాబురావు మాట్లాడుతూ, మణుగూరు ఓపెన్‌కాస్ట్ బ్లాస్టింగ్, బొగ్గు లారీల రవాణా వలన గ్రామాలు దుమ్ముతో కమ్ముకుపోతున్నాయని, ప్రజలు ఊపిరితిత్తుల, గుండె, చర్మ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొంతమంది వ్యాధుల వలన మరణించారని, ప్రైవేట్ ఆస్పత్రుల ఖర్చులతో ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు బొల్లం రాజు, నైనారపు నాగేశ్వరరావు, పరువు ప్రభాకర్, నరసింహారావు, అనిత, బావుసింగ్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్లో బతుకమ్మ వేడుకలు

మణుగూరు, మహా : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన బతుకమ్మ పండుగను సుందరయ్య నగర్ లోని బ్రైట్ మైండ్స్ ప్లే స్కూల్లో శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకను ఉద్దేశించి కరస్పాండెంట్ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు పూల పండుగగా పిలిచే బతుకమ్మ పండుగ గురించి పకృతితో కలగలిసిన అంశాలను, పండగ విశిష్టత గురించి వివరించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు సహకరించిన చిన్నారులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రశంసలు, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, గ్రీష్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దసరాకు ప్రత్యేక బస్సులు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా: దసరా పండుగ సందర్భంగా కొత్తగూడెం డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లుగా కొత్తగూడెం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ దసరా పర్వదినం నేపథ్యంలో ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల సౌకర్యార్థం కోసం సుమారుగా 130 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కొత్తగూడెం హైదరాబాద్ మార్గం మధ్యలో ఈ బస్సులను ఎక్కువగా నడిపించడం జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. కొత్తగూడెం డిపో పరిధిలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తామని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు.

## సింగరేణి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ



మణుగూరు, మహా : తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలను మణుగూరు పివి కాలనీ సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్ కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రకరకాల పూలతో రంగురంగుల బతుకమ్మలను అలంకరించి సంప్రదాయ పద్ధతిలో వేడుకలు జరిపారు. అలాగే పిండి వంటలు తయారు చేసి బతుకమ్మకు సమర్పిస్తూ, మంచి జీవితం ప్రసాదించమని ప్రార్థనలు చేశారు. పాఠశాల హెచ్ఎం కళ్యాణి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ తరహా వేడుకలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## కాంట్రాక్టర్లకు కార్మికుల బీమాపై అవగాహన..

మణుగూరు మహా : సింగరేణి కాలా రైస్ మనగురి ఏరియాలోని కాంట్రాక్టర్లకు కాంట్రాక్టు కార్మికులకు ప్రమాద బీమా 40 లక్షలు వర్తింపజేసే పథకంపై శనివారం జి ఎం కార్యాలయం సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం దుర్గం రాంచందర్ మాట్లాడుతూ.. సింగరేణి సీ అండ్ ఎండి బలరాం సర్వతో కాంట్రాక్టు కార్మికులకు అనుకొని సందర్భంలో జరిగే ప్రమాదాల వలన కుటుంబాలు ఆగమైపోకుండా ఉండేందుకు బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేశారన్నారు. ఇందులో భాగంగానే చైర్మన్ బలరాం హెచ్ డీ ఎఫ్ సి, పంజాబ్ నేషనల్ బ్యాంక్ లతో మాట్లాడి బీమా సదుపాయం కల్పించే విధంగా కృషి చేశారన్నారు. సింగరేణి కాంట్రాక్టర్లు అందరూ కాంటాక్ట్ కార్మికుల వేతన బ్యాంకు ఖాతాలను ఆయా బ్యాంకులకు మార్చుకోవాలని సూచించారు. తద్వారా ఎవరైనా కాంట్రాక్టర్ కార్మికుడు మృతి చెందితే రూ.40 లక్షల బీమా సదుపాయం వర్తిస్తుందని తెలిపారు.

# నేటి నుంచి బతుకమ్మ సంబరాలు షురూ

### మార్కెట్లోకి వచ్చిన పలు రకాల పువ్వులు... ప్రారంభమైన అమ్మకాలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా: బతుకమ్మ పండుగ రానే వచ్చేసింది.. బతుకమ్మ సందడితో మహిళల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఆదివారం నుంచి బతుకమ్మ సంబరాలు షురూ కావడంతో శనివారం నుండే కొత్తగూడెం మార్కెట్లో పూల అమ్మకాల సందడి మొదలైంది. స్థానిక సూపర్ బజార్ సెంటర్లో వ్యాపారస్తులు పూల దుకాణాలను ఏర్పాటు చేసి అమ్మకాలు మొదలు పెట్టారు. విజయవాడ నుంచి పూలను కొనుగోలు చేసే ఇక్కడ దిగుమతి చేసుకుంటున్నారు. బతుకమ్మ పండుగ మొదలు కావడంతో మార్కెట్లో మహిళలతో సందడి వాతావరణం నెలకొంది.**

## అల్లిశంకర్‌కు జాతీయ అవార్డు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా: కొత్తగూడెం పట్టణానికి చెందిన సింగర్ అల్లిశంకర్ కు ఎఫ్ టి పి సి ఇండియా హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో బేగంపేట్ కంట్రీ క్లబ్ లో శనివారం జరిగిన గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో భాగంగా అరుదైన ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. గత 40 సంవత్సరాలుగా తెలుగుతోపాటు హిందీ తెలుగు మలయాళ తమిళ్ కన్నడ పంజాబీ మొదలైన భారతీయ భాషల్లో సినీ లలిత జానపద గజల్ తిల్లానా జావలి లాంటి గీతాలను ఆలపిస్తూ అన్ని భాషల సంగీత అభిమానులను ఆనందపరుస్తున్న అల్లిశంకర్ కు ఇండియా సింగర్ గా అవార్డుతో ఎఫ్ టి పి సి హైదరాబాద్ సంస్థ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ సెలబ్రిటీలు సోనం నేహా దీక్షిత్ ముమైత్ ఖాన్ మాజీ హైకోర్టు న్యాయమూర్తి మాల్యాద్రి ఎఫ్ టి పి సి అధ్యక్షులు చైతన్య జనరల్ సెక్రెటరీ వి ఎస్ వర్మ, మీడియా చైర్మన్ కిరణ్ బేజాడీ మీడియా చైర్మెన్ చంద్రశేఖర్ అంతర్జాతీయ మిమిక్రీ రత్న రమేష్ సినీ డైరెక్టర్ వి.సముద్ర పలువురు సినీ పాల్గొన్నారు.

## పోడు సాగుదారులపై దౌర్జన్యం ఆపాలి



మణుగూరు, మహా : ఫారెస్ట్ అధికారులు పోడు సాగుదారులపై దౌర్జన్యం, పంటల విధ్వంసం తక్షణమే ఆపాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మణుగూరు మండలంలోని పోడు భూములను సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఇటీవల బుడుగుల, ఇప్పలగుంపు ప్రాంతాల్లో పత్తి పంట చేతికి వచ్చే సమయంలో పంటను పీకడం, ట్రెంచులు కొట్టడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పోడు భూముల జోలికి వెళ్ళొద్దని ఫారెస్ట్ అధికారులకు హెచ్చరిస్తూ, కొత్తగా పోడు నరకవద్దని సాగుదారులకు సూచించారు. వలస ఆదివాసులు దశాబ్దాలుగా ఇక్కడే జీవిస్తూ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటు హక్కు కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వాలు వివక్ష చూపుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు శేఖర్, రాజయ్య, రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్కర్లు లేక ఇబ్బందిపడుతున్నాం

కారేపల్లి, మహా: గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాలు పాత జీవో ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశ్రమ పాఠశాలల ఎదుట వర్కర్లు జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు శనివారం కు 9వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు వెంకట రమణ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో వర్కర్లు లేక అవస్థలు పడుతున్నామని డైలీ వేజ్ వర్కర్ల వేతనాల చెల్లింపుకు 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను ప్రస్తుతం అమలు చేయాలని చూడటం విచారకరమన్నారు. జీవో 64తో వేతనాలు చెల్లిస్తే వర్కర్లకు సగం వేతనాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జీఓ నెంబర్ 64ను అమలకు పూనుకోని వేతనాలు తగ్గించే ప్రయత్నం చేయటం విచాకరమన్నారు.

# పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల మోకాళ్ళగుంపు లో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ సహా ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు స్వయంగా వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలు అద్భుతంగా, తయారు చేసీ బతుకమ్మలతో అట, పాటలతో విద్యార్థులు నృత్యం చేశారు. మన సాంప్రదాయాలు ఆచారాలు అనుగుణంగా నిర్వహించే పండగల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భారీ ఎత్తున పాల్గొని డీజే పాటలతో బతుకమ్మ నృత్యం చేయడం జరిగింది. గ్రామ మహిళలు కూడా వచ్చి బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులను ఉత్తేజ పరిచ్చారుఅనంతరం బతుకమ్మలను దగ్గర్లో ఉన్న నీటి కాలువలో నిమజ్జనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో.మహిళా సమైక్య అధ్యక్షురాలు అనూష, సంగీత, వెంకటరమణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.





# సిపిఐ జాతీయ మహాసభలకు తొమ్మిది మంది ప్రతినిధులు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ఈ నెల 21 నుంచి ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్లో జరగనున్న సిపిఐ జాతీయ మహాసభలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొమ్మిది మందికి అవకాశం లభించించి. ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, నరాటి ప్రసాద్, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, దేవరకొండ శంకర్ శనివారం చండీఘర్కు బయలుదేరివెళ్లారు. రాష్ట్ర పార్టీ కోటానుంచి కొత్తగూడెంకు చెందిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రతినిధిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలోని కోల్బెల్ట్ ప్రాంతాల్లో ప్రతిపాదనలో వున్న నూతన బొగ్గగనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అదేవిధంగా మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం, వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అమలు, కార్మిక చట్టాల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, గ్రామీణ ప్రాతంలో గిరిజన, గిరిజనేత పేదల భూ సమస్యలు, విమానాశ్రయం, జిల్లాలో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు వంటి వాటిపై జిల్లా తరుపున తీర్మానం ప్రవేశపెడతామని తెలిపారు.

# వైయస్సార్ నగర్‌లో విద్యుత్ సమస్యలపై సమీక్ష



**మణుగూరు, మహా :** విద్యుత్ సౌకర్యం లేని మణుగూరు మండలంలోని వైయస్సార్ నగర్‌ను విద్యుత్ శాఖ టిజి ఎన్ పిడిసిఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) వి మోహన్ రావు శనివారం సందర్శించారు. స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సోలార్, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసే అంశంపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైయస్సార్ నగర్‌లో విద్యుత్ సదుపాయం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం డిఈ. కే జీవన్ కుమార్, కన్స్ట్రక్షన్ డిఈ వెంకటేశ్వర్లు, కన్స్ట్రక్షన్ ఏడిఈ, మణుగూరు ఏడిఈతో పాటు మణుగూరు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలను వివరించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వం ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.కమిటీ సభ్యులు ప్రతి కేసును పారదర్శకంగా వేగవంతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ సూపర్డెంట్ హనుమంతరావు, కార్యాలయ సిబ్బంది, కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లక్ష్మీ బాయి, చాట్ల రవికుమార్, లకావత్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం




**మణుగూరు, మహా :** మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు మణుగూరు గ్రంథాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ పసుపులేటి వీరబాబు, డీఎస్పీ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వ్యసనం సమాజానికి తీవ్రమైన ముప్పు అని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు వాడే వ్యక్తి మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తం దానికి బలవుతుందని పేర్కొన్నారు. యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకోవాలంటే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులెవరు ఆందోళన చెందవద్దు కూపన్ల ద్వారా యూరియా పంపిణీ

**కారేపల్లి, మహా:** యూరియా కోసం రైతు ఎవరు ఆందోళన చెందవద్దని మండలానికి కేటాయించిన యూరియాను కూపన్ల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. సింగరేణి మండలంలో అధికారులు రైతులు ఇబ్బందులు పడకుండా 4కేంద్రాల వద్ద యూరియా పంపిణీ ఏర్పాట్లు చేశారు. కారేపల్లి సహకార సంఘం మాణిక్యారం చర్లపల్లి రొట్టె మాకిరేవు రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ ప్రక్రియను శనివారం జిల్లా వ్యవసాయ అధికారి ఏ డి ఏ తుమ్మలపల్లి కరుణశ్రీ సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పరిశీలించారు. పంపిణీ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీస్ రక్షణతో జరుగుతున్న ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల అవసరాల కనుగుణంగా యూరియా సరఫరా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఏ ఈ ఓ లు కారేపల్లి ఎస్సై బైరు గోపి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 20 మహా : తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ఉత్సవాలను మంగాపురం తండా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రకరకాల పూలతో రంగురంగుల బతుకమ్మలను అలంకరించి సంప్రదాయ పద్దతిలో వేడుకలు జరిపారు. అలాగే పిండి వంటలు తయారు చేసి బతుకమ్మకు సమర్పిస్తూ, మంచి జీవితం ప్రసాదించమని ప్రార్థనలు చేశారు. పాఠశాల హెచ్ఎం ఆనందరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ తరహా వేడుకలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# కీర్తి చక్ర అవార్డు అందుకున్న తులసీదాస్

ఖమ్మం, మహా: : ఖమ్మం పట్నానికి చెందిన డాక్టర్ జెట్టి శ్రీకృష్ణ తులసీదాస్ ప్రతిష్టాత్మకమైన కీర్తి చక్ర పురస్కార్ జాతీయస్థాయి అవార్డు శనివారం నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రీ గౌతమేశ్వర శ్రీ ఆర్యాణి సంస్థలు ఆధ్వర్యంలో డా. జి. వెన్నెల గద్దర్ తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ చేతులు మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత్ మాతాకు అభినందనలు సంకలన పుస్తక ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. సభ అధ్యక్షులు డా. దూడపాక శ్రీధర్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కలలు సాహిత్యం ప్రాచీన కలలను వెలికి తీసే అందుకు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా అవార్డులు ప్రధానం చేయడమేనని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో డా. వైరాగ్యం ప్రభాకర్ , ప్రముఖ కవి, విమర్శకులు, శతాధిక పుస్తక ప్రచురణ కర్త గుమ్మడి ఉజ్వల ఒమర్ ఏజాస్ ఖాన్ రచయిత, ఢిల్లీజీ తెలంగాణ ఉద్యమ జానపద కళాకారులుడా. దీటి గోపాలకృష్ణయ్య, ప్రముఖ సామాజిక కార్యకర్త, వినాయక ఫౌండేషన్ కుంచాల లావణ్య , ప్రముఖ స్త్రీ అలంకరణ నిపుణురాలు యాదగిరి శ్రీనివాస్ , సేంద్రీయ వ్యవసాయ పరిశోధన నిపుణులుడా. వికె. వికె. కళాధర రావు , ప్రముఖ యోగా గురువులుడా. పారువెల్లి దుర్గ భవాని , ఉజ్వల మణి రాయల్ , కవయిత్రి, ముఖ్య కార్యవర్గ సభ్యులు, ఆర్యాణి ఫౌండేషన్డా. టి. శ్రీధరాచార్యులు . అవిఘ్న ఆర్యాణిత,. అనుజ్ఞద్వైత తెలంగాణ ఏపీ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నిర్మల నిస్వార్థ వాగ్వినయ భూషిత రత్న, నవ మార్గదర్శి, ఉప పీఠాధిపతి మరియు శ్రీ.శ్రీ.శ్రీ కవితమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జె ఎస్ కే తులసీదాస్ అవార్డు రావడం పట్ల ఖమ్మం శ్రీరామ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ అభినందనలు తెలిపారు. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవలందిస్తూ ప్రవచనాలు హిందూ సాంప్రదాయ కార్యక్రమాల్లో దుర్గా పాల్గొని కార్యక్రమాలు విజయవంతంలో కళా రంగంలో మరియు సాహిత్య రంగంలో చరిత్ర రంగంలో పురాణ రంగంలో కార్యక్రమాలు చేస్తూ అనేక మన్ననాలు పొందారు. పిల్లలు సాహిత్యం సాంప్రదాయం విలువలు గౌరవం పట్ల ఉండేందుకు చిన్ననాటి నుండే పుస్తకాలు అలవాటు పట్టణం పట్ల అభిరుచులు ఉండే విధంగా పిల్లలకు ఆధ్యాత్మికమైన పుస్తకాలు అందజేస్తూ విద్యారంగంలో విద్యార్థులు ముందడుగు వేయాలని సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.






# జీళ్ళచెరువులో ముమ్మరంగా యూరియా పంపిణి చేసిన అధికారులు



కూసుమంచి, మహా: కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో శనివారం నాల్గవ విడత యూరియా బస్తాలను అగ్రికల్చర్, సోసైటీ, పంచాయతీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణి చేశారు. అగ్రికల్చర్ ఏఈవో రవిందర్ ఆధ్వర్యంలో 441 నుంచి టోకెన్ నుంచి 550 టోకెన్ వరకు మొత్తం 110 యూరియా బస్తాలను జీళ్ళచెరువు రెవెన్యూ పరిధిలోని జీళ్ళచెరువు, కేశ్వాపురం, మునిగేపల్లి, అగ్రహారం, గోపాలరావుపేట రైతులకు పంచాయతీ కార్యాలయంలో పంపిణి చేశారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు యూరియాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏఈవో రవీందర్ మాట్లాడుతూ రైతులందరికీ యూరియాను పంపిణి చేస్తున్నామని, వారం రోజుల వ్యవధిలో నాలుగు సార్లు యూరియా జీళ్ళచెరువుకు వచ్చిందన్నారు. రైతులందరికీ సరిపడా యూరియాను అందజేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, మొక్క ఉపేందర్, ఐతగాని నాగేశ్వరరావు, బెజవాడ శ్రీకాంత్, సునిల్, సిబ్బంది రమేష్, గోపి, నాగయ్య, వెంకన్న, గ్రామ దీపికా మౌనిక పాల్గొన్నారు.

# నేటి నుండి బతుకమ్మ సంబరాలు

ఖమ్మం, మహా: బతుకమ్మ సంబురాలు తెలంగాణ వ్యాప్తంగా ధూంధాంగా మొదలుకానున్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేసింది. రాష్ట్రప్రభుత్వం రోజుకో జిల్లాలో రాష్ట్రస్థాయి వేడుక నిర్వహిస్తుండగా, ఈనెల 25న భద్రాచలంలో పండుగ జరగనుంది. బతుకమ్మ కోసం ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని ప్రధాన ఆలయాలను ముస్తాబుచేస్తున్నారు. రాష్ట్ర షెడ్యూల్ లో భాగంగా ఈ నెల 21న హైదరాబాద్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమం ఉంటుంది. అదే రోజు సాయంత్రం హన్మకొండలోని చారిత్రక వేయిస్తంభాల ఆలయం ప్రాంగణంలో రాష్ట్రస్థాయి వేడుకలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 22న హైదరాబాద్‌లోని శిల్పారామంలో, మహబూబ్ నగర్‌లోని పిల్లలమర్రి వద్ద సంబరాలు నిర్వహిస్తారు. 23న నాగార్జున సాగర్‌లోని బుద్ధవనం, 24న భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, కరీంనగర్ సిటీ సెంటర్‌లో వేడుకలు జరుగుతాయి. 25న భద్రాచలం, ఆలంపూర్ జోగులాంబ ఆలయాల్లో పండుగ నిర్వహిస్తారు. 26న నిజామాబాద్‌లోని అలీసాగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో సంబరాలు ఉంటాయి. అదే రోజు ఉదయం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తారు. 27న ఉదయం నెక్లెస్ రోడ్డులో మహిళల బైక్ ర్యాలీ, సాయంత్రం ఐటీ కారిడార్‌లో బతుకమ్మ కార్నీవాల్ ఉంటాయి. 28న నగరంలోని ఎల్బీ స్టేడియంలో 50 అడుగుల బతుకమ్మను ఏర్పాటు చేసి, 10 వేల మందికి పైగా మహిళలతో గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా భారీ వేడుకలను నిర్వహిస్తారు. 29న పీపుల్స్ ప్లాజాలో ఉత్తమ బతుకమ్మ పోటీలు నిర్వహిస్తారు. స్వయం సహాయక సంఘాలతో కార్యక్రమాలు చేపడతారు. 30న ట్యాంక్‌బండ్‌పై గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, వింటేజ్ కార్ల ర్యాలీ, బతుకమ్మ లైటింగ్ ప్రదర్శన, జపనీయుల ప్రదర్శన (ఇకెబానా), సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో నిర్వహిస్తారు. ఈ నెల 25 నుంచి 29 వరకు హైదరాబాద్ స్టేట్ గ్యాలరీలో బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ ఉంటుంది.